ఉపాధ్యాయుల పోస్టుల ప్రక్రియను పూర్తి చేయాలి : టీఎస్‌యూటీఎఫ్

మహమ్మదాబాద్ : ఉన్నత పాఠశాలలో పండిత, వ్యాయమ ఉపాధ్యాయుల పోస్టుల ప్రక్రియను పూర్తి చేయాలని తక్షణ పదోన్నతులు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రవికుమార్ అన్నారు. బుధవారం మహమ్మదాబాద్, గండీడ్ మండలాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని జూలపల్లి, నంచర్ల, వెన్నచేడ్, సల్కరిపేట్, కొమిరెడ్డిపల్లి పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ విధానాన్ని(సిపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని అని సూచించారు. యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల యూటీఎఫ్ అధ్యక్షులు ఎస్ వెంకటయ్య, హన్వాడ మండల అధ్యక్షులు కిష్ట నాయక్, గండీడ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్, సంపత్, సాయన్న, వేణుగోపాల్వర్మ, నాగరాణి, రాజకుమారి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
గురువారం 16 ఫిబ్రవరి 2023

కంటివెలుగు కళ్లద్దాల పంపిణీ

నవ తెలంగాణ- మిడ్జిల్

కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా దూరపు చూపు లోపం ఉన్న వారి కోసం కళ్లద్దాలు బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వా సుపత్రిలో పంపిణీ చేశామని డాక్టర్ మానుప్రియ తెలిపారు. మిడ్జిల్‌లో 51 మందికి, అయ్యావారిపల్లిలో ఏడుగురికి, కొత్తపల్లిలో 8 మందికి, ఈదులబాయి తండా లో ఇద్దరికి దూరపు చూపు కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు.

అవినీతి జలగలు.. వదలని గద్దలు ?

- పట్టణంలో అవినీతి జలగలు
- పేదల కిచ్చిన స్థలాలు వదలని గద్దలు
- ప్రధాన రహదారిపై నిర్మిస్తున్న అక్రమ కాంప్లెక్స్
- నిర్మాణాలకు అనుమతులు అవసరం లేదా !

బాదేపల్లి నిర్మిస్తున్న కాంప్లెక్స్ నిర్మాణం

మౌలానా అబ్దుల్ కలం కాలనీలో...

నవ తెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలో ఎటు చూసినా ఇష్టానుసారంగా ఇంటి నిర్మాణాలు జరగడంతో పాటు ఎలాంటి అనుమతులు కూడా లేకుండానే కడుతున్నారంటే ఇంతకంటే అవినీతి ఇంక ఎక్కడైనా ఉంటుందా అని ప్రజలు బహిరంగంగా పాలకులను విమర్శిస్తున్నారు. అసలు విషయానికి వస్తే బాదేపల్లి పట్టణంలో సర్వే నంబర్ 11లో2004 సంవత్సరం కంటే ముందు నుంచి పేదలు ఇండ్లు నిర్మించుకునేందుకు పట్టాలు అందజేశారు. ఇన్నాళ్లు అక్కడ మైనార్టీలు, బీసీలు దళితులు బుడగ జంగాల కులాల చెందినవారు ఉండడంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. కానీ ఇటీవల ప్రధాన రహదారి విస్తరించడంతోపాటు జాతీయ రహదారికి కేవలం రెండు కిలోమీటర్ల దూరం ఉండడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చందు తొండడంతో కొందరు బడా వ్యాపారుల కన్ను ఈ స్థలాలపై పడింది. ప్రధాన రహదారిపై దాదాపు 300 గజాల స్థలం కొందరు నాయకులు మధ్యవర్తిత్వం చేసి అసలైన పట్టాదారులకు నయానో భయానో ముట్టజెప్పి పట్టాలు లాక్కొని నోటరీ చేయించి ఎలాంటి అనుమతులు లేకుండానే బడా కాంప్లెక్స్ నిర్మాణానికి తెర లేపారు.అసలు నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ముందుగా తహసీల్దార్ కార్యాలయం నుంచి అధికారులు వెళ్లి పరిశీలన చేసిన తర్వాత ఆ దరఖాస్తు మున్సిపాలిటీ అధికారులకు ఫార్వర్డ్ చేస్తారు. మున్సిపాలిటీ అధికారులు వచ్చిన దరఖాస్తు స్క్రూటినీ చేసి అనుమతులు ఇస్తారు. ఇల్లు నిర్మాణదారుడు ఇచ్చిన ప్లాన్ ప్రకారం కాకుండా నిబంధనలకు అధిక్రమించి ఇంటి నిర్మిస్తేనే అధికారులు విజిలెన్స్ అధికారులు అక్కడికి వెళ్లి ఆపేస్తారు. కానీ జడ్చర్ల పట్టణంలో ఏడవ వార్డులను నిర్మిస్తున్న కాంప్లెక్స్ ను తమ దృష్టిలో లేదని అధికారులు చెబుతున్నా వార్డు కౌన్సిలర్ గాని మున్సిపల్ అధికారులు కానీ ఎందుకు ఆపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ నిర్మాణాల వెనక ఒక మహిళ నాయకురాలి భర్త పార్టీ మారిన నాయకుడు ఉన్నాడని తెలుస్తుంది.

> బతుకలేని వారికి గూడు లేని వారిని ఆదుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన స్థలాలపై పెద్దల కన్ను పడింది. పెద్దల డబ్బుకు అధికారం తోడైతే ఇంకేముంది ఎలాంటి అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణాలు జరుగుతాయని పలువురు ఆరోపించారు.

నోటీసులు ఇస్తాం

మౌలానా అబ్దుల్ కలాం కాలనీలో నిర్మిస్తున్న కాంప్లెక్స్ సంబంధించి మాకు ఎలాంటి సమాచారం లేదు. నిర్మాణం ఆపేసి వారికి నోటీసులు ఇవ్వడం జరుగు తుంది.

షైక్ మహమ్మద్, జడ్చర్ల కమిషనర్

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే ధ్యేయం : మంత్రి

మహబూబ్ నగర్ : వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. వక్ఫ్ కమిటీ సభ్యులు విలువైన ఆస్తుల పరిరక్షణతో పాటు పేద ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. బుధవారం ఈద్గా- వక్ఫ్- ఈ రహమానియా, జామియా మజీద్, జహంగీర్ పీర్ ఐటీఐ, వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీలతో తమ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. ముస్లిం మైనారిటీ పేదల సంక్షేమం కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నాలుగు కమిటీలు ఇచ్చే ప్రతిపాదనల మేరకు ఏప్రిల్ నెలలో కార్యాచరణ ఉండబోతోందని మంత్రి తెలిపారు. స్థానిక కమిటీలో ప్రాతినిధ్యం లభించని వారికి రాష్ట్ర కమిటీ లో ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మైనార్టీ నేతలు అన్వర్ పాషా, ఇక్బాల్, హనీఫ్, వాహబ్ తాజ్, జావేద్ బేగ్, కౌన్సిలర్లు పాషా, రాషద్, మోసిన్, అంజాద్, షబ్బీర్, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు అన్వర్, నాయకులు మీరాజ్, మక్బూల్ నిరంజన్, సఖ్య, మక్బుల్, గౌస్ పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-గండీడ్



మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జీ. రవి నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధరణి పోర్టర్ లోని దరఖాస్తులను పరిశీలించి, లబ్ధిదారుతో మాట్లాడి క్రయవిక్రయాలు జరపాలని సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డురూమును,రికార్డులను తనిఖీ చేశారు.కార్యాలయంలోని అన్ని రూములు ఆవరణ శుభ్రంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-జడ్చర్ల

బీఆర్ఎస్ పార్టీ నాయకులు కావేరమ్మ పేట మాజీ వార్డు మెంబర్ నడిమింటి రవి కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి బుధవారం పరామర్శించారు. మంగళవారం అనారోగ్య కారణంతో నడిమింటి రవి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల లోని బాధిత కుటుంబానికి వచ్చి రవి పార్థివదేహానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

' కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటా '

మహమ్మదాబాద్ : మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అమీనా అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి తాను అందుబాటులో లేనందువలన పార్టీ మండల అధ్యక్షులు కేఎం నారాయణచే వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మండల సంయుక్త కార్యదర్శి ఎం రామవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ధ్యానమోని రాములు, పాల్గొన్నారు.

వివాహిత మహిళా అదృశ్యం

బాలానగర్ : జడ్చర్ల మండల పరిధిలోని పోల్లేపల్లి గ్రామానికి చెందిన నాగమణి(38) అదృశ్యమైనట్లు ఏఎస్ఐ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఏఎస్ఐ కథనం ప్రకారం వివరాలు.. బుధవారం తల్లిగారైనా గౌతాపూర్ కు వచ్చి ఈనెల 12 న ఇంట్లో నుంచి తప్పిపోయిందని తెలిపారు. విషయం తెలుసుకున్న భర్త శివానంద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు..

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవ తెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో కుచేర్కల్ గ్రామంలో గుర్క సాయి కుమార్ (22) అకస్మాతుగా మరణించారు.మృతికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంతాపం తెలిపి కుమార్ అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్ యూవసేన సభ్యుల ద్వారా ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధారాణి ఆనంద్ గౌడ్, డైరెక్టర్ బోయ శ్రీశైలం, వార్డు సభ్యులు రాములు,శివలింగం,మల్లేష్ నాయకులునర్సింహులు,బాలకిషన్,గోపాల్,కృష్ణయ్య,వెంకటయ్య గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

'పండిత్,పిఈటిల సమస్య పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదే '

నవ తెలంగాణ- జడ్చర్ల

రాష్ట్రంలోని పండిత్ల ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. పాలమూరు రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా టీఎస్ యూటిఎఫ్ బలపరిచిన అభ్యర్థి మాణిక్ రెడ్డి తరఫున బుధవారం ఆయన జడ్చర్ల పట్టణంలోని పలు పాఠశాలలో ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయ నాయకులు నర్సింలు మన్యం వెంకటయ్య కృష్ణ సాయన్న నజీర్ పాల్గొన్నారు.

ఘనంగా తుల్జాభవానికి పూజలు

జడ్చర్ల : గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం శ్రీ తుల్జా భవాని అమ్మవారిని బీజేపీ నాయకురాలు బాలా త్రిపుర సుందరి అన్నారు. బుధవారం మండలంలోని పోచమ్మ గడ్డ తండాలో గిరిజనులు నిర్వహించిన తుల్జా భవాని పండుగకు హాజరైన ఆమె వారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ జ్యోతి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కే మురళి నాయక్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, జడ్చర్ల టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకట్, బీజేవైఎం టౌన్ అధ్యక్షులు పిట్టల నరేష్, ఎస్సీ మోర్చా నగర అధ్యక్షులు జగదీష్, సంతోష్, రవి, రాజు, ఈశ్వర్, శేఖర్, రాము, శివ, చెన్న, బోసు తదితరులు పాల్గొన్నారు..

'కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి '

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



రాహుల్ గాంధీ పాద యాత్ర అనంతరం కాంగ్రెస్ సిద్ధాం తాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి పిలువు నిచ్చారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ముగిసిన సందర్భంగా జోడోయాత్ర సందేశం కాంగ్రెస్ సిద్ధాంతాలను తీసుకుపోవాలని ఉద్దేశంతో గద్వాల్ నియోజకవర్గంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం 15 ఫిబ్రవరి గట్టు మండలంలో ఉదయం లింగాపురం, చిన్నోనిపల్లి, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు గద్వాల నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర మూడవరోజు కొనసాగుతుందన్నారు.కార్యక్రమంలో పీసీసీ ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌస్, జిల్లా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమల్, గట్టు మండల అధ్యక్షులు రవి నాయుడు, గద్వాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, అలెగ్జాండర్, మైనుద్దీన్, అంబేద్కర్, శ్రీకాంత్,లింగాపురం, చిన్నోనిపల్లి నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలం : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ- హన్వాడ

పాపన్న గారి మాణిక్ రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు లేక పేద విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని నాణ్యమైన విద్యను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కిష్టయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలో నీ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా పర్యటించారు. కొత్తపేట కంకర లోని వివిధ ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి రాష్ట్రవ్యాప్తంగా డిప్యూటీడీఈవోలు ఎంఈఓ లు పూర్తిస్థాయిలో లేక విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందనిన్నారు. ఎంఈఓ లను పూర్తిస్థాయిలో నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ జిల్లాల యూటీఎఫ్ అభ్యర్థి పాపన్న గారి మాణిక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో ఆయనతోపాటు టిఎస్ యూటిఎఫ్ మండల కమిటీ అధ్యక్షులు కే కిష్టయ్య నాయక్ ,మండల సీనియర్ నాయకులు సంపత్ కుమార్ ,ఉపాధ్యక్షులు రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ- మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి తెలుగు సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి నాలుగు నుంచి ఐదు నెలల పాటు జీతాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. సాధారణ కార్మికులైన గ్రామపంచాయతీలో పనిచేస్తున్న నిరుపేదలైన దళిత గిరిజన, వెనుకబడిన తరగతుల వారే పనిచేస్తున్నారని. తెలిపారు. అలాంటి కార్మికులకు నెలల తరబడి జీతాలు రాకుంటే ఎలా బతుకుతారని, అప్పులు చేసి ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇచ్చే జీతాలు అతి తక్కువ 8500 కూడా అందరికీ సమానంగా ఇవ్వడం లేదని, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు తమ ఇష్టానుసారంగా జీతాలు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 20న దేవరకద్ర ఎమ్మెల్యే స్వగ్రామమైన అన్న సాగర్ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్ రాజీవ్ రెడ్డికి, ఎంపీడీవో సాయి లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లు యాదయ్య ,వెంకటయ్య, బాలస్వామి మంగమ్మ వెంకటమ్మ, అచ్చలయ్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి జ్ఞాపిక అందజేత

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అఖిలభారత శాంతి సంఘం ప్రతినిధులు బుధవారం రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపికను అందించారు.జిల్లా అధ్యక్షులు కె లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఎం ఖలీల్, బలాలుద్దీన్, మహమ్మద్ అజీజ్ ఎస్ఆర్ఐ తదితరులు కలిశారు. ఈ నెల 5 తేదీన మహబూబ్ నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రపంచ శాంతి, జాతీయ సమైక్యత, రాజ్యాంగ స్ఫూర్తి,తదితర అంశాలపై కవి సమ్మేళనం నిర్వహించామని తెలిపారు. అనేకమంది కవులు పాల్గొన్న ఈ సమావేశ స్ఫూర్తిగా ప్రపంచ శాంతికి సంఘీభావం ప్రకటించారని వారు తెలిపారు. మతోన్మాదాన్ని, మతమౌఢ్యాన్ని, ఉగ్రవాదాన్ని, సామ్రాజ్యవాదాన్ని ఎండబడుతూ ప్రపంచ శాంతికై అఖిలభారత శాంతి సంఘీభావ సంఘము కృషి చేస్తుందని వారు తెలిపారు. ఉన్నతమైన లక్ష్యాలతో ప్రపంచశాంతికి కృషి చేస్తున్న అఖిలభారత శాంతి సంఘీభావ సంఘానికి తమ సంఘీభావం ఉంటుందని మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శాంతి సంఘీభావ సంఘం బాధ్యులను అభినందించారు.

మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది : కలెక్టర్

మహబూబ్ నగర్ : గ్రూప్ పోటీ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు సమాజంలో ఒక ఉన్నత స్థానాన్ని సంపాదించాలన్న కృషి, పట్టుదలతో చదివి మీ భవిష్యత్తును మీరు తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ అన్నారు.బుధవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో గ్రూప్ 2,3,4అభ్యర్థుల కు ఉద్దేశించి ఏర్పాటుచేసిన 3 నెలల స్పెషల్ ఫౌండేషన్ కోర్స్ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు .రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనార్టీ శాఖల ద్వారా పేద అభ్యర్థుల కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 2015 నుండి ఇప్పటి వరకు వివిధ రకాల ఉచిత కోచింగ్ శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే కోచింగ్ కేంద్రాలకు పేద, మధ్య తరగతి విద్యార్థులు మాత్రమే వస్తారని, అయినప్పటికీ ప్రైవేటు కోచింగ్ సంస్థలతో పోలిస్తే ప్రభుత్వ కోచింగ్ కేంద్రాలు ఎంతో నాణ్యతతో ,మెరుగైన ఫ్యాకల్టీతో నిర్వహించామని తెలిపారు.దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తరగతి లో బోధిస్తున్న అంశాలపై అభ్యర్థులు ఎక్కువగా దృష్టి సారించాలని ,వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో వారి భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకునే అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారులు, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ తదితరులు హాజరయ్యారు .

కరాటే శిక్షణా తరగతులు ప్రారంభం

మహబూబ్‌నగర్ : కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) మార్కెట్ రోడ్డులో బుధవారం విద్యార్థులకు కరాటే శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఊర్మిళ మాట్లాడుతూ కరాటే నేర్చు కోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెరగడంతోపాటు ఆత్మరక్షణ, మానసిక ఎదుగుదలకు ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు కరాటే నేర్చుకొని జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరారు. శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మీపరిమళ,గాయత్రి, అనసూయ,రజాక్,రేవతి, సబిత పాల్గొన్నారు.

ఇంటీరియర్ డిజైన్ షాప్ ప్రారంభం

గండీడ్ : మండల కేంద్రంలో బుధవారం విక్రమాదిత్య నూతన ఇంటీరియర్ డిజైన్ షాప్ ను ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గృహనిర్మాణదారులు ఇంటీరి యర్ డిజైన్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా మండల కేంద్రంలోని విక్రమాదిత్య ఇంటీరియర్ డిజైన్ షాపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కస్టమర్లకునాణ్యమైన మెటీరియల్,గిట్టుబాటు ధరకు అందించాలని షాప్ యజమాని కృష్ణను సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏపీఎస్ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి,జడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ చంద్రకళ నరేష్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,సీనియర్ నాయకులు రాజ్ కుమార్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,నగేష్,పెంటయ్య, శ్రీధర్,కృష్ణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ ఈవెంట్స్‌లో 165 మంది అభ్యర్థుల అర్హత

మహబూబ్ నగర్: పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ ఎస్సై ఉద్యోగాలకు నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలలో 165 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు పోలీస్ శాఖ వారు తెలిపారు.పోలీస్ శాఖలోని కానిస్టేబుల్, ఎస్ఐ. ఉద్యోగాల భర్తీ క్రమంలో బుధవారం స్థానిక స్టేడియం గ్రౌండ్స్ లో ఉదయం 5.00 గంటల నుండి దేహ దారుఢ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ రోజు పురుష అభ్యర్థులకు జరిగిన పరీక్షలలో నేటి రోజున 600 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా, 495 మంది హాజరయ్యారు. వీరిలో 165 మంది అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తిచేసి తరువాతి పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. దేహ దారుఢ్య పరీక్షకు సాఫీగా సాగేందుకుగాను ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్లు యోగేష్ గౌతమ్, జిల్లా ఎస్పీ కే.నరసింహ,ప్రత్యేకంగా పర్యవేక్షించారని తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కొరకు డీపీఓ. సిబ్బంది, ఇతర అధికారులు ఆయా ఈవెంట్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకుని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు.

గిరిజన సంక్షేమానికి పెద్దపీట : మంత్రి

మహబూబ్ నగర్ : తండాలను గ్రామపంచాయతీలుగా చేసి వేలాది మందిని సర్పంచులుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా పద్మావతి కాలనీ, అయ్యప్ప కొండ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ మహారాజ్ గుడిలో బంజారా సంప్రదాయం ప్రకారం మహా భోగ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ దేవాలయ కమిటి చైర్మన్ చంద్రా నాయక్, ప్రధాన కార్యదర్శి దేవుజా నాయక్, కోశాధకారి గోపాల్ నాయక్, గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, గ్రూప్- 1 అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ గౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, డిఎస్‌డిఓ పాండు, కౌన్సిలర్లు మోతీలాల్, లక్ష్మణ్ నాయక్, నాయకులు అంతీరాం నాయక్, డా. శేఖర్, దేవుజా నాయక్, దశరథ్ నాయక్, గంగారాం నాయక్, తానాజీ, హరిచందర్ నాయక్, ఆనంద్ నాయక్, రాములు నాయక్, గోవర్ధన్ నాయక్, రంగ, రవి రాథోడ్, రామ కృష్ణ, గిరిజన ఉద్యోగులు సంఘాల నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

మహబూబ్ నగర్‌లో..

మహబూబ్ నగర్: మహబూబ్ నగర్ జిల్లా గిరిజనులకు జిల్లా కలెక్టర్ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కొండ పై ఉన్న సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం వద్ద సంత్ సేవాలాల్ 284 జయంతి వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, ఉద్యోగుల కార్యదర్శి చంద్రనాయక్,ఉపకార్యనిర్వహక సమాచార ఇంజనీర్ ఇంద్రనాయక్, తదితరులు హాజరయ్యారు.

మహమ్మదాబాద్: బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను బుధవారం చౌదర్పల్లి పెద్దతండలో గ్రామ సర్పంచ్, తాండ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాట్రవత్ శ్రీదేవి,ఎంపీటీసీ సోనీ బాయి, దేవాలయ ఫౌండర్ దేవిజానాయక్, పాల్గున, రాములు, యువకులు రవి, లోకేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజాపూర్ : సేవాలాల్ మహారాజ్ గారి 284వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాజాపూర్ మండల కేంద్రల్లో ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ,డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి,జీసీసీ చైర్మన్ వాల్యా నాయక్ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జడ్పీటీసీ మోహన్ నాయక్, సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షులు సభ శ్రీనివాస్ నాయక్ హజరైయ్యారు.

జడ్చర్ల : సంతు సేవాలాల్ 284వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బాదేపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి గిరిజన సంఘం నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. శంకరయ్య పల్లి తాండ సమీపంలోని బొంగరాల గుట్ట దగ్గర నిర్మించిన సంతు సేవాలాల్ ఆలయం దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య,సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు వడిత్య రమేష్ నాయక్,శంకర్ నాయక్,లోకేష్ నాయక్,గోపాల్ నాయక్,కౌన్సిలర్ చైతన్య చౌహాన్, కోట్ల ప్రశాంత్ రెడ్డి,సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,పిట్టల మురళి,సర్పంచ్ లు గాంగ్య నాయక్, రాములు నాయక్,దీపక్ రాథోడ్, రవి నాయక్,ఉప సర్పంచ్ పాండునాయక్, పాల్గొన్నారు.

బాలానగర్ : జాతీయ రహదారి పక్కన పెద్దాయపల్లి చౌరస్తా వద్ద సేవాలాల్ జయంతి వేడుకల్లో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూజా చేశారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలం కొర్ర తండా గ్రామ పంచాయ తీలోని సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం తండా ప్రజలు మా వేషధారణ ఆకట్టుకుంది.కార్యక్రమంలో యువనాయ కులు, ఉద్యోగస్తులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు

మహమ్మదాబాద్‌లో..

PUBLIC NOTICE

I, The general public hereby informed that **MADUGULA HEMA W/o. PULIPAKA MURALI KISHORE,** aged about 37 years, Occ: Business, R/o. House No. 12-2-422/108, Priya Colony, Gudimalkapur, Mehdipatnam,Asifnagar, Hyderabad., has approached the Shriram Finance Ltd., Himayathnagar Branch, Hyderabad., by put her documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **MADUGULA HEMA W/o. PULIPAKA MURALI KISHORE,** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Plot No. 124 Part, admeasuring 200.00 Sq.Yds., in Survey Nos. 107/AA, 108, 110/P, Situated at "SREE GANESH NAGAR, PHASE-III", Thirmalapur Village & G.P., Rajapur Mandal, Mahabubnagar District, and bounded by: **BOUNDARIES FOR PLOT NO.124 PART,** NORTH: Plot No. 125
SOUTH: Remaining Part of Plot No. 124
EAST: 33-0 Wide Road
WEST: Plot No. 121

R. VENKATESHWAR RAO B.A.L.L.B.
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE Ltd.
5-3-28 Near Ramlayam Temple,
Kukatpally, Hyderabad-72
Cell: 9391093568, 6519005749

దేశభక్తి గేయాలపై విద్యార్థులకు శిక్షణ

పెద్దమందడి : అక్షర దీక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మనిగిల్లలో విద్యార్థులకు దేశభక్తి గేయాలపై శిక్షణ నిర్వహించారు.ప్రముఖ సంగీత మాస్టారు పాండురంగయ్య ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు పాఠశాల విద్యార్థులకు వివిధ దేశభక్తి గేయాలను పాడడంలో శిక్షణ ఇచ్చారు. కీబోర్డ్ పై విద్యార్థులకు పాటలు పాడించడం చూపించారు. ఇలాంటి పాటలు నేర్చుకోవడం వల్ల విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ. శంకర్‌గౌడ్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సంగీతం మాస్టారు పాండురంగయ్యను విద్యార్థులు శాలువా ,మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మణిగిల్ల ప్రధానోపాధ్యాయులు పీ. శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాజువేపై ట్రాక్టర్లు ఆపొద్దు : సర్పంచ్

ఆత్మకూరు : మండలంలోని రేచింతల గ్రామం నుంచి పెబ్బేరు వెళ్లే దారిలో గ్రామ పక్కన గల ఊక చెట్టుపై వాగుపై గల కాజువే(బ్రిడ్జి) పైన ఇసుక నిమిత్తం ట్రాక్టర్ల వారు తమవంతు కోసం ట్రాక్టర్లను ఆపొద్దని రేచింతల సర్పంచ్ సరోజ రాఘవేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు ఉదయం రేచింతల నుంచి పెబ్బేరు వెళ్లి తిరిగి వస్తుండగా అక్కడ ట్రాక్టర్లు ఆపడంతో బస్సు ఆలస్యం అవుతుందని పేర్కొన్నారు. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్ యజ మానులు గమనించి ట్రాక్ట ర్లు ఆపొద్దని కోరారు. అలాగేశాఖపురం గ్రామస్తులు సహకరించాలని కోరారు.

న్యాయసేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- లోక్ అదాలత్ జిల్లా కార్యదర్శి వీ. రజని

వనపర్తి : న్యాయస్థానాలలో ప్రజలకు అందిస్తున్న లోక్ అదాలత్ సేవలను విస్తరింపజేయాలని లోక్ అదాలత్ జిల్లా కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి. రజని అన్నారు. బుధవారం వనపర్తి న్యాయస్థానంలో లోక్ అదాలత్, లీగల్ ఎయిడ్ న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉచిత న్యాయ సేవల విభాగాలను ఏర్పాటు చేసేందుకు లోక్ అదాలత్ సంస్థ తగు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలోనూ వివిధ ప్రాంతాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి అర్హులైన వారికి న్యాయ సేవలను అందించేందుకు ఆసక్తి కలిగిన న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు ముందుకు రావాలని కోరారు. జిల్లాలోని అచ్యుతాపుర, పానగల్, శ్రీరంగాపురం, రేవల్లి, గోపాల్‌పేట, మదనాపురం, చిన్నంబావిలలో కొత్తగా లీగల్ ఎయిడ క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రామాపురం కలెక్టర్ ఆఫీసులలో ప్రస్తుతం క్లినిక్‌లు కొనసాగుతు న్నాయన్నారు. వివిధ కేసులకు ఉచితంగా న్యాయవాదులను నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ. కిరణ్‌కుమార్, కృష్ణయ్య, ఉత్తరయ్య, పుష్పలత, దినేష్‌రెడ్డి, తిరుపతయ్య, శోభారాణి, జయలక్ష్మి, రాజు, ఏణుక, శిరీష్, చంద్రప్రసాద్, భరత్, శంకర్, న్యాయవాదులు మల్లేష్ యాదవ్, పారా లీగల్ వాలంటీరుగా చేయడానికి ముందుకు వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలో యువకుల పాత్ర కీలకం

కొత్తకోట : బీఆర్ఎస్ పార్టీలో యువకుల పాత్ర ఎంతో కీలకమని మున్సిపల్ చైర్‌పర్సన్ పొగాకు సుకేసిని విశ్వేశ్వర్ అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన బెడ బుడగజంగం కమిటీ ఉపాధ్యక్షుడు,బీఆర్ఎస్ యువనాయకులు గణేష్ వివాహ దినోత్సవం సందర్భంగా మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీ. వినోద్ సాగర్, సలహాదారుడు కే బీచుపల్లి, ప్రచార కార్యదర్శి పీ. శంకర్,పీ ఖాజా, డీ. సాయికుమార్, ఎస్. నరసింహ, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్‌తో ఇబ్బందులు

వనపర్తి రూరల్ : జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహం వద్ద ప్రతిరోజు ట్రాఫిక్‌జామ్‌తో రాకపోకలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. ఖమ్మం చౌరస్తా ఉండేదే చిన్నగా అక్కడ రోడ్డు మీద కూరగాయల వ్యాపారాలు చేస్తుంటారు.రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తే కూడా పోలేని పరిస్థితి అక్కడ నెలకొంది. ఆ ప్రదేశంలో పలు బండ్లు ఆ రోడ్డుపైనే వ్యాపారాలు కొనసాగిస్తుండటంతో కార్లు, ఆటోలు అటు నుంచి ఎదురెదురుగా వచ్చాయంటే ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి తీర అది క్లియర్ కావడానికి 15 నిమిషాల సమయం పడుతుందని ప్రయాణికులు, పాదచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరమైన సేవల కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి ఆ మార్గంలో వెళ్లే పోయిన వ్యక్తి బయటికి రావడం కష్టంగా మారిందని పలు వురు పేర్కొంటున్నారు. కూరగాయల వాళ్లకు మార్కెట్ భవనం కల్పించి నప్పటికీ కూడా వారు అక్కడి నుంచి వెళ్లకుండా రోడ్డుపైనే విక్రయాలు చేస్తుండడం గమనార్హం. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా వాళ్ళు అదేవిధంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. సంబంధిత మున్సిపల్ అధికారులు చర్య తీసుకుని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ప్రజలు, స్థానికులు కోరుతున్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : ఎమ్మెల్యే

ధరూర్ : కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబానికి భారాస పార్టీ రూ. 2లక్షలు బీమా చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందజేశారు. గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామానికి బీఆర్ఎస్ కార్యకర్తల వేమన రోడ్డు ప్రమాదంలో మరణించారు.బీఆర్ఎస్ సభ్యత్వంలో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాద బీమా కింద 2.00.000 లక్షల చెక్కును వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే చేతుల మీదుగా వేమన కుమారుడు నామిని కే .గోవర్ధన్‌కు రెండు లక్షల చెక్కును అందజేశారు. అనంతరం నూతన గృహాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బంబు రామన్ గౌడ , వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్ ,ఎంపీపీ విజయ్, మండల సర్పంచులు సంఘం అధ్య క్షుడు హనుమంతు నాయుడు, సర్పంచ్ చిన్న గోవిందు, వివిధ గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ, సింగిల్ విండో డైరెక్టర్స్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు గడపగడపకు అందించాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల

అచ్చంపేట రూరల్ :సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించేందుకు అధికారులు, నాయకులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శాంతాబాయి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని వివిధ అంశాలపై మాట్లాడారు. వేసవి సమీపిస్తున్నందున తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ డీఈ హేమలతను ఆదేశించారు. గ్రామాలలో ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. విద్యుత్ సదుపాయాన్ని రైతన్నలకు నిరంతరం అందించేందుకు విద్యుత్ అధికారులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మండడి రాజిరెడ్డి, జెడ్పీటీసీ మంత్ర్యా నాయక్, మిషన్ భగీరథడీఈ హేమలత, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని.. పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఐ డీ ఓ సీ సమావేశ మందిరంలో ఎన్నికల నియమావళి అమలు పై నోడల్ అధికారులు, ఎంసీ ఎంసీ టీమ్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, అకౌంటింగ్ టీం, ఎస్ ఎస్ టీ, వీఎస్ టీ, వీవీటీ ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలియన్స్, స్టాటస్టికల్ సర్వైలియన్స్, మీడియా మేనేజింగ్ బృందాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలియన్స్, స్టాటస్టికల్ సర్వైలియన్స్ ప్రధాన భూమిక పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కానీ, వారి ప్రతినిధులు నిర్వహించే సమావేశాలను నిశితంగా పరిశీలించాలని సంబంధించిన వీడియోలు, క్లిప్పింగ్ లు అకౌంట్ టీములకు సమర్పించాల్సి ఉంటుందన్నారు.ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే పరిస్థితులను గుర్తించాలని కోరారు. ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలియన్స్‌స్టాటస్టికల్ సర్వైలియన్స్ టీములు సమన్వయంతో పనిచేయాలని షాడో టీమ్ ల మాదిరి సమాచార సేకరణ ఉండాలని సూచించారు. సీ-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాకు సంబంధించిన అన్ని చెక్ పోస్టుల వద్ద 24 గంటల తనిఖీ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని, డబ్బు రవాణా, లిక్కర్, బహుమతులు వంటి వాటికి అవకాశం లేకుండా పటిష్టంగా నిఘా ఉంచాలని ఆదేశించారు. మండల స్థాయి ఎంసీసీ టీములు నివేదికలు ఎప్పటికప్పుడు అందించాలని, ఎన్నికల విధుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం రవాణా తనిఖీలు చేయాలన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం గం.1-00 వరకు రిపోర్ట్ చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ లో 08545 233525 నెంబర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్. డీ. ఓ. పద్మావతి, నోడల్ అధికారులూ, సిబ్బందిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సాధనే సేవాలాల్‌కు నిజమైన నివాళి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్యా నాయక్

పాన్‌గల్‌లో..

పాన్‌గల్ : గిరిజన సమస్యల సాధనే సేవాలాల్‌కు నిజమైన నివాళి అని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్యా నాయక్ అన్నారు. ఫిబ్రవరి 15 నుంచి 20 వరకు జరుగుతున్న సేవాలాల్ 284 వ జయంతోత్సవాలలో భాగంగా బుధవారం పాన్‌గల్ మండలం అన్నారం తండాలో తెలంగాణ గిరిజన సంఘంఆధ్వర్యంలో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగాజిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడారు. బంజారాల మార్గ దర్శకుడు, గొప్ప సంఘసంస్కర్త, పోరాట యోధుడు సేవాలాల్ మహారాజ్ అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలతో పాటు ఇచ్చిన వాగ్దానాల అమలుకై పోరాడాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని బంజారా గిరిజనులు గత అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. మరో 11 బీసీ కులాలను గిరిజన జాబితాలో కలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. అంతకుముందు యువతీ యువకులు గిరిజన మహిళలు ప్రజా ప్రతినిధులు ర్యాలీలో పాల్గొని గిరిజన సంస్కృతిని కాపాడు కోవాలని నృత్యాలు, డప్పులు, కోలాటాలు, ఆటపా టలతో గిరిజనులు చేసిన నృత్యాల ప్రదర్శనలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు , అన్నారం సర్పంచ్ రంగనాయక్, శివ నాయక్, జానకి రాములు, లాలుపతి నాయక, భాస్కర్ నాయక్, నాయక్, మహేందర్ నాయక్, భాగ్యలక్ష్మిదేవమ్మ, లాలమ్మ, పూజారి వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడిలో..

సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలి

కొత్తకోట : సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమని సీఎం కేసీఆర్ కు గిరిజనుల పట్ల అపారమైన గౌరవం ఉందని, అందుకే సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారని ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ అన్నారు. బుధవారం కొత్తకోట మండలం నాటేల్లి పెద్ద తండాలో సంత్‌సేవాలాల్ మహారాజ్ 284 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న తండా, పెద్ద తండాల నుంచి మండల కేంద్రం వరకు డీజే, నృత్యాలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలను అందరూ ఆచరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా గ్రామ యువకుడు ఏం గోవిందు నాయక్ మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్ కు సేవాలాల్ మహారాజ్ ప్రతిమ గల ఫోటోను అందజేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, అయ్యన్న, నాటేల్లి మాజీ సర్పంచి ఎద్దుల నగేష్, సర్పంచ్ దేవి లక్ష్మణ్ నాయక్, వినోద్ సాగర్, షకీల్, మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిరూరల్‌లో..

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

వనపర్తి రూరల్ /పెద్దమందడి

టీజేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బుధవారం గిరిజనుల దార్శనికుడు సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ సంచార జీవితం గడిపే బంజారాలకు అద్భుత జీవన మార్గాలను బోధించి స్థిర నివాసం ఏర్పరచుకునేలా చేసి వారిలో చైతన్యాన్ని నింపి నా వ్యక్తి అని అందుకే ఆయనను బంజారాలు భగత్ స్వరూపంగా భావిస్తారన్నారు. జన చైతన్యం కోసం సమాజ హితం కోసం అంటరానితనం మూఢాచారాలు ధూమపానం, మద్యపానం, చెడువసనాలు తదితర అంశాలపై ప్రజలను అప్పటి పాలకులను సన్మార్గంలో నడిపించడానికి చేసిన బోధనల వల్ల ప్రజల్లో ఎంతో మార్పు వచ్చిందని అన్నారు. పెద్దమందడి మండలంలోని ముందరి తండా, చీకరుచెట్టు తండా, స్కూల్ తండాలలో సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహి ంచారు. ముందర తండాలో సంత్ సేవలాల్ మహ రాజ్ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం సేవాలాల్ చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు. ఆయా కార్యక్రమాలలో భూరోజు గిరిరాజు , నాయకంతి నరసింహ శర్మ , విభూతి ఈశ్వర్ ,రవి , డప్పు నాగరాజు, వెంకటేశ్వర్లు, గద్వాల కృష్ణ , నాగ నల్ల చిన్న రాములు . సులిగిరి వెంకట స్వామి , రమేష్, చారి , వెంకటేష్ , సంఘమముని వెంకటయ్య రంగస్వామి, దాసరాజు , ప్రవీణ్ , విద్యార్థులు, పెద్దమందడిలో ఎంపీపీ మెఘారెడ్డి, ఖిల్లా ఘనపూర్ ఎంపీపీ కృష్ణా నాయక్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సర్పంచ్‌లు జయంతి, రాధా కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బి.సత్యరెడ్డి, రమేష్ గిరిజన తండావాసులు, జిల్లా స్థాయి గిరిజన నాయ కులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తకోటలో..

బ్రహ్మకుమారి నిలయంలో శివరాత్రి ఉత్సవాలు

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని చల్మారెడ్డి హాస్పిటల్ వెనుక భాగంలోని బ్రహ్మకుమారి నిలయంలో బుధవారం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు శివరాత్రి ఉత్సవాలను మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ప్రారంభించారు . అనంతరం ఆయన శివ ధ్వజారోహణం చేసి శివలింగానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కుమ్మరి జిల్లా రాజయోగిని బీకే మాధవి మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగాల స్థాపన శివరాత్రి ఉత్సవాలలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశామని భక్తులు పాల్గొని శివుని కృపకు పాత్రులు కావాలలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆవుల రమేష్ , బీఆర్ఎస్ నాయకులు తిరుమల్, రాజయోగి కె మహదేవి , సంచాలికా బీకే శోభ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వరి తెగుళ్లను నివారించుకోవాలి

- మండల వ్యవసాయాధికారి వినయ్‌కుమార్

ఆత్మకూరు : వరి తెగుళ్లను నివారించుకోవాలని మండల వ్యవసాయాధికారి వినయ్‌కుమార్ సూచించారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని ఆరేపల్లి గ్రామంలో వరి పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది యాసంగిలో వరి పంట లకు సల్ఫేడ్ దుష్ప్రభావం, జింకులోపం , కాండం తొలచే పురుగు ప్రభా వంతో పంటల ఎదుగుదల తగ్గిందని అన్నారు. కాండం తొలిచే పురుగు నివారణకు కార్బోఫ్రిన్ మూడు గ్రాముల గుళికలు, లేదా కార్టప్ హైడ్రో క్లోరైడ్ నాలుగు గ్రాముల గుళికలను పొలాల్లో చల్లాలని సూచించారు. సల్ఫర్ ప్రభావం ఉన్న పంట వేర్లు నల్లగా మారి కుదురు మొత్తం కోడిగుడ్ల వాసన వస్తుందని అన్నారు. సల్ఫర్ నివారణకు పొలంలో ఉన్న నీళ్లను మొత్తం తీసేసి బాగా ఆరబెట్టాలి ,ఆ తర్వాత కార్బెండిజం మాంకోజెబ్ మిశ్రమమైన సాఫ్రాడిని రెండు గ్రాములు ఒక లీటరు, చేలామిక్ జింక్ ఒక గ్రాము ఒకలీటర్ల కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో వ్యవసాయవిస్తరణ అధికారిఎస్. సింధుజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తోటలో పరపరాగ ఫలదీకరణ

వనపర్తి రూరల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ ఫామ్ తోటల పెంపకంలో మూడవ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా బుధవారం శ్రీరంగాపురం మండలంలోని కంబలా పురంలోని ఆనంద రెడ్డి తోటలో ఆయిల్ ఫామ్ చెట్ల మగ పుష్పాలపై జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ చేతుల మీదుగా విడిచిపెట్టడం జరిగింది జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల విస్తీర్ణ పథకంలో భాగంగా ఇప్పటివరకు 818 మంది రైతులకు సంబంధి ంచిన 2398 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటడం జరిగిందని పైలట్ ప్రాజెక్టులోభాగంగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో నాటబడిన టువంటి ఆయిల్ ఫామ్ తోటలు మూడవ సంవత్సరంలో ప్రవేశిస్తున్న క్రమంలో మొట్టమొదటిసారిగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని జిల్లాఉద్యాన , పట్టు పరిశ్రమల శాఖ అధికారి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీయూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రామ్ మోహన్ రావు , ఉద్యాన అధికారులు ఆర్ కృష్ణయ్య ఎస్. సురేష్ , ఆయిల్ ఫామ్ ఏరియా మేనేజర్ సుమంత్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ జిల్లా సమన్వయ అధికారులు , రైతులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

వనపర్తి రూరల్ : చాటకూలీల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్ చెప్పారు. బుధవారం చిట్యాల దగ్గరలో గల వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో చాటకూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను మార్కెట్లో తూకం చేసేటప్పుడు అడుగుధాన్యాన్ని చాటకూలీలు తీసుకోవడంతో రైతులకు నష్టం కలుగుతుందన్నారు. చాటకూలీల డబ్బులు తీసుకోవడానికి ఇష్టపడరని తదితర డిమాండ్లను చైర్మన్ ముందుంచారు. మీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చైర్మన్ చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సోలిపురం బాలేశ్వర్ రెడ్డి , డైరెక్టర్లు గంధం వరంజ్యోతి, శివశంకర్ , నందు , శంభు, శ్రీను, శంకరమ్మ , పసుపుల బాలకృష్ణ , మార్కెట్ సెక్రటరీ లక్ష్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండలకేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇట్టి లోన్లకు అప్లై చేసుకున్న అభ్యర్థులు వంద మంది విద్యార్థులు హాజరయ్యారు. మరికల్ మండల కేంద్రానికి కేవలం మైనారిటీలకు రెండు యూనిట్లు కేటాయించడం చాలా బాధాకరమని ముస్లిం యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ముస్లిం మైనార్టీలకు సరైన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంపీడీవో కార్యాలయ అధికారులు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

నవతెలంగాణ- వంగూరు

మండల కేంద్రంలోని గాజర పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయంగా వీధులు నిర్వహించారు. కలెక్టర్‌గా అవంతి, డీఈవోగా సంధ్య, ఎంఈఓగా భార్గవి, ప్రధానోపాధ్యాయురాలుగా అనూష, 17మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగామారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సైదులు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు నరసింహ, గ్రామపెద్దలు నారాయణరావు, చెన్నకేశవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో కలెక్టరేట్ ప్రాంగణం ఉండాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు

ఆహ్లాద వాతావరణంలో కలెక్టరేట్ ప్రాంగణం ఉండాలనిక లెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నూతన ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్లో జరుగుతున్న పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనం చుట్టూ పచ్చదనంతో ఆహ్లాదకరంగా కనిపించేలా పండ్లు, పూలు ఆహ్లాదంగా కనిపించే మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రారంభం నుండి దారులకు ఇరువైపులా ఎక్కడా గ్యాప్ లేకుండా బ్రహ్మాండంగా మొక్కలు నాటాలని చెప్పారు. కలెక్టర్‌తోపాటు ఆర్ అండ్ బీ ఎస్సీ నర్సింగం, ఆర్‌అండ్‌బీ ఈఈ భాస్కర్, జిల్లా ఉద్యాన శాఖఅధికారి చంద్రశేఖరరావు, ఈఈపీఆర్ దామోదర్‌రావు, ఆర్ అండ్‌బీ డీఈ రమాదేవి, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త హంస్సేన్‌నాన్నమ్మ మాద్గుల మైసమ్మ(60) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గిరినాయక్ రూ. 5వేలు, స్థానిక ఎంపీటీసీ లావణ్య అమరేష్ రెడ్డి రూ. 5వేలు, సర్పంచ్ కొమ్ము రాజయ్య వెయ్యి రూపాయలు మొత్తం రూ. 11వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో రాచాలపల్లి ఉపసర్పంచ్ పర్శరాములు, బీఆర్ఎస్ నాయకులు బంటు, అరుణ్, మాద్గుల రాములు, పులిజ్వాల చంద్రకాంత్, మొండేళ్ల శ్రీశైలం, రాచకొండ గోపి, పోలె చందు, కోష్లా, మాద్గుల శేఖర్, మాద్గుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం

- అబ్బురపరిచిన స్వామి వారి వార్షికోత్సవం

నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని లక్నారంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద బుధవారం స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అశేష జనవాహిని మధ్య గురుస్వామి నిరంజన్ ఆధ్వర్యంలో కల్యాణ ఉత్సవం అనంతరం అబ్బురపరిచే విధంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓంకార అచల పీఠాధిపతులు శ్రీరామడుగు గురు భాబ్రమేంద్రస్వామి హాజరై భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు అవంచ మురళీధరాచార్యులు, ఒరసు నిరంజన్, రమేష్, ఆలయ పూజారి నిరంజన్, గురు స్వామి అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు శ్రీ కౌలే జగన్నాథం, ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

శివస్వాములకు అన్నదానం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

శివమాలాధారణ ధరించి కాలినడకన పాదయాత్ర చేస్తున్న శివ స్వాములకు నిత్యం అన్నదానం, ఫలహారం గత 4రోజులుగా విజయవంతంగా చేయుచున్నామని శివసేన సమితి అధ్యక్షుడు సుంకరి బాలరాజు బుధవారం తెలిపారు. అచ్చంపేట ఎస్సై గోవర్ధన్ క్వింటాళ్ల బియ్యం, ఆకుల రవి, బల్దూరి మల్లేష్, మద్రిపల్లి శంకర్‌ల ఆర్థిక సహాయంతో దాదాపు 14వందల మందికి అన్నదానం, పండ్లను శివస్వాములకు దానం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు గొర్ల నర్సింహ, ఎస్సై గోవర్ధన్, ఆకుల రవి, బల్దూరి మల్లేష్, మద్రిపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎంపీపీ

నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజల్లో నెలకొన్న కంటి సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం యొక్క లక్ష్యం అని ఎంపీపీ బక్క రాధజంగయ్య అన్నారు. బుధవారం మండలంలోని ముచ్చర్లపల్లిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ రాధ జంగయ్య స్థానిక సర్పంచ్ వీరెడ్డి పర్వత్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యం ఖర్చులేకుండా తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తేవడం తెలంగాణ ప్రజలకు గొప్ప వరమన్నారు. కార్యక్రమంలో కో -ఆప్షన్ కలిమ్ పాషా, వార్డు మెంబర్ వెంకటేష్, హెల్త్ సూపర్వైజర్ దార ప్రసాద్, ఏఎన్ఎంలు, సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ శ్రీరామ్, కురుమయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే రైతన్నలకు మేలు..

నవ తెలంగాణ - వంగూరు

టీఆర్ఎస్ ప్రభుత్వం మాకొద్దు.. గతంలో కాంగ్రెస్ పాలనలోనే రైతన్నలకు మేలు జరిగిందని జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ అన్నారు. బుధవారం జోడోయాత్రలో భాగంగా మండలంలోని మిట్టసదగోడులో గడపగడపకు తిరుగుతూ రైతన్నల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమైందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మాకొద్దని ప్రజలు తెలియజేస్తున్నారని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు టీఆర్ఎస్ పేరుతో జాతీయ పార్టీ అని చెప్పి నాటకానికి ఒడిగట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్ రద్దు చేయడం ఖాయమని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పండిత్‌రావ్, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గువ్వశివశంకర్, మండల సీనియర్ నాయకులు విష్ణు వర్ధన్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి, రంగారావు, గ్రామ నాయకులు, అంజి, కృష్ణయ్య, శేఖర్, చిన్నయ్య, గెలవయ్య, మహేష్, శ్రీశైలం, అంజనేయులు, లక్ష్మయ్య, జగన్, మనోహర్, సత్యనారి, తిరుపతయ్య, చంద్రయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

శివ స్వాములకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ- తెలకపల్లి

మహాశివరాత్రి పర్వదినాలలో భాగంగా సుదూర ప్రాంతాల నుండి శ్రీశైలం కాలినడకన వెళ్తున్న శివ స్వాములకు బుధవారం పండ్లు పంపిణీ చేసినట్లు ఎంపీటీసీ భారీగారి లక్ష్మమ్మ తెలిపారు. పండ్లు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ భాష మౌని రాములు, టౌన్ అధ్యక్షులు సత్యం, ఉపాధ్యక్షులు తుమ్మ శివ, ప్రధాన కార్యదర్శి భారీగారి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు చెన్న నరసింహ, బన్నే రాములు, వార్డు సభ్యులు సాయిరాం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నవతెలంగాణ -కందనూలు

పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుఖ జీవన్ రెడ్డి గార్డెన్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల వసతి గృహాల 893 మంది పదోతరగతి విద్యార్థులకు రానున్న పదోతరగతి పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలనే అంశంపై ప్రేరణ తరగతులు, భవిష్యత్ మార్గదర్శక తరగతులను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రేరణ తరగతులు ప్రారంభించి మాట్లాడారు.. పదోతరగతి పరీక్షలకు కేవలం 41రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలంటే స్వీయ ప్రణాళికతోపాటు పాఠ్యాంశ పునశ్చరణ కీలకమని కలెక్టర్ సూచించారు. ఈ విద్యాసంవత్సరంలో పరీక్ష రాసి 'పదికి పది' గ్రేడ్ పాయింట్లు సాధించి, సత్తా చాటిన విద్యార్థులకు సాంఘిక సంక్షే మ శాఖ నుంచి గోల్డ్ మెడ ల్‌తోపాటు కలెక్టర్‌గా తాను కూడా విద్యార్థులకు ఏదో ఒకమంచి ప్రదేశానికి విహారయాత్రకు వెళ్లి గడిపేలా అవకాశం కల్పిస్తానన్నారు. ఈ ఏడాది పది పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు గడిచిన ఐదుసంవత్సరాల ప్రశ్నపత్రాలను తప్పనిసరి గా చూడాలన్నారు. వాటి ద్వారా పరీక్షల్లో విద్యార్థులు తేలికగా ఉత్తీర్ణత సాధిస్తార న్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వార్డెన్‌లను ఆదేశించారు. వసతిగృహాల్లో వందశాతం ఫలితాలు సాధించేలా కృషిచేయాలని ఆదేశించారు. హాస్టల్లో సబ్జెక్ట్ ట్యూటర్లను నియమించుకోవాలని, అందుకు నిధుల కొరత ఏమీ లేదన్నారు. పదోతరగతి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావచ్చు అని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్య జీవితానికి అత్యంత కీలకమని మహనీయులు అంబేద్కర్ పూలే ఆశయాల కనుగుణంగా విద్యార్థులు ముందుగా తమ లక్ష్య సాధనకు మార్గదర్శకులైన మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడంతో పాటు అందుకు అనుగుణంగా శ్రమించాలన్నారు. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని ప్రసాదించే విద్యను ప్రతి విద్యార్థి సాధించాలని కోరారు. పదోతరగతి ప్రతి విద్యార్థి జీవితానికి ఓ మైల్ స్టోన్ లాంటిదని కలెక్టర్ అన్నారు. కష్టపడితేనే అనుకున్న బంగారు భవిష్యత్ ముందుంటుందన్నారు. బీసీ మరియు ఎస్సీ వసతిగృహాల విద్యార్థులను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో రాణించేలా కృషి చేయాలన్నారు. ప్రేరణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో రాణించాలని కోరారు. అనంతరం ఎస్సీ, బీసీ వసతి గృహాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ లక్ష్మణ్ ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. అన్ని సబ్జెక్టుల నిష్ణాతుల్లైన ఉపాధ్యాయులచే ఆయా సబ్జెక్టుల్లో ఉన్న విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామ్‌లాల్, బీసీ సహాయ సంక్షేమ అధికారి శ్రీధర్ జి, ఎస్సీ సహాయ సంక్షేమ అధికారి కే సుదర్శన్, బీసీ, ఎస్సీ వసతి గృహాల వార్డెన్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ. కోటి విరాళం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ. కోటి విరాళం ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని శ్రీ సత్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. అంచెలంచెలుగా మనజాతులు ఎదుగుదలలో ముందున్నారని అన్నారు. వచ్చే జయంతి వేడుకలను ఇంకా ఘనంగా నిర్వహించుకుందామని తెలిపారు. ప్రభుత్వమే కార్యక్రమానికి నిధులు మంజూరు చేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ఏ గిరిజనుల ఇళ్లల్లో చూసినా ప్రభుత్వ ఉద్యో గులుగా, వైద్యులుగా, వివిధరంగాలలో ముందున్నారని వివరించారు. ప్రజాజీవి తంలోకి రావాలంటే అవగాహన తప్పనిసరిగ్గా ఉండాలని అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి ఎన్ని అడ్డంకులు సృష్టించినా గుడి నిర్మాణం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, ఎంపీపీ శాంతాబాయి లోక్యనాయక్, జెడ్పీటీసీలు మంత్రియా నాయక్, రాంబాబు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరాం నాయక్, గోపాల్‌నాయక్, రాజేశ్వర్‌రెడ్డి, శంకర్ మాదిగ, బోద్యునాయక్, మంగ్యనాయక్, గిరిజన అధికారులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్ రెడ్డిని గెలిపించండి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ- కందనూలు

మార్చి 13 న జరిగే మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అధ్యాపకులకు పిలుపు నిచ్చారు. బుధవారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్, కల్వకుర్తిపట్టణాల్లో డిగ్రీ కళాశాలలు విద్యాసంస్థల్లో పర్యటించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అధ్యాపకులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యావ్యవస్థ ప్రైవేట్ పరమైనదని జూనియర్ కళాశాలలు మొదలుకుని యూనివర్సిటీల దాకా అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉండటం చేత ఉన్న కొద్దిపాటి ప్రభుత్వ ఉన్నత విద్యారంగం కుంచించుకుపోయే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలలో 2004తరువాత నియామకమైన అధ్యాపకులకు పాత పింఛన్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలకు గ్రాంట్లు ఇస్తూ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌చేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. అధ్యాపకులకు పదోన్నతులు కల్పించి ఖాళీపోస్టులకోసం కొత్త నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసన మండలిలో సమస్యల పరిష్కారానికి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఒత్తిడి పెంచడానికి టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని మొదటి ప్రాధాన్యతా ఓటువేసి గెలిపించాలని కోరు. ఎమ్మెల్సీవెంట టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డా.యం.శ్రీధర్‌శర్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.ఉమాదేవి, జిల్లా కో-శాధికారి జె.బాల్‌రాజు, జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, పి.మహేశ్‌బాబు, కె.శంకర్, పి.రామేశ్వరయ్య, ఎం.శ్రీనివాసులు సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.నెహ్రూప్రసాద్, సి.తిరుపతయ్య ఎస్.చంద్రమోహన్ రెడ్డి, ఖాజా, సలీం, టి.కురుమయ్య బి.పరమేశ్వర్, డి.శేషగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్యశిబిరం ప్రారంభం

నవతెలంగాణ - తిమ్మాజీపేట

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇప్పలపల్లి రాళ్లచెరువు తండాలో బుధవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచులు మన్నెమ్మ గమిలీలతో ప్రారంభించారు. ఇప్పలపల్లి రాళ్లచెరువుతాండతోపాటు చుట్టుపక్క తండాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడం ఆపరేషన్ కావల్సిన వారికి ఆపరేషన్‌కు రెఫర్ చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ స్థానిక నాయకులు రాములు పాండురంగారెడ్డి శ్యామ్ వైద్య సిబ్బంది స్వప్న వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు పీఆర్సీ అమలు చేయాలి

గ్రామపంచాయితీ కార్మికుల పాదయాత్ర
CITU

నవ తెలంగాణ- కందనూలు

గ్రామపంచాయతీ కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన పీఆర్సీ హామీని వెంటనే అమలు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేల ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పంచాయతీ కార్మికుల పాదయాత్ర కొల్లాపూర్ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తూ వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని ఆయన అన్నారు. మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం పల్లెప్రగతి పేరుతో పల్లెప్రగతి ప్రకృతి వనం పేరుతో కార్మికులతో నానా రకాల పనులు చేయిస్తూ వేతనాలు ఇవ్వడంలో వ్యత్యాసాలు చూపిస్తున్నారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ సంవత్సరం క్రితం రాష్ట్రంలో ఉన్న అన్నిరంగాల కార్మికులకు పీఆర్సీ వర్తింపజేసి కేవలం గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రమే పీఆర్సీ వర్తింప చేయకుండా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన పీఆర్సీ హామీని వెంటనే అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వంపై ప్రజా ఉద్యమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, వీఆర్ఏ జేఏసీ చైర్మన్ ఆర్ విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, కొండయ్య, లింగస్వామి, సైదులు, లక్ష్మయ్య, మల్లేష్, లక్ష్మీ, కృష్ణమ్మ, వెంకటమ్మ, వాసమ్మ పాల్గొన్నారు.

చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలి

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

ప్రతి విద్యార్థి జీవితంలో ఎదగాలంటే చదువు ముఖ్యమని దానికోసం చదువులో పోటీ తత్వం అలవర్చుకొని ఇష్టంతో చదివితే భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. విద్యయే మూలధనమని గుర్తించుకొని భవిష్యత్ అంధకారం కాకుండా ప్రతి ఒక్కరూ తప్పకుండా చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. 25 సంవత్సరాలు కష్టపడి చదివితే 75 సంవత్సరాలు ఆనందంతో గడపవచ్చని, అలాగే తల్లిదండ్రుల కన్నకలను నెరవేర్చుతూ దేశభవిష్యత్‌ను శాసించగలిగే శక్తి మీకు వస్తుందని క్వాలిఫికేషన్‌కోసం చదవడం కాదు క్యారెక్టర్‌కోసం చదువుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి అవకాశం ఉంటుందన్నారు. నేటి కంప్యూటర్ యుగంలో ఇంగ్లీష్‌కు ప్రాధాన్యత ఎక్కువ అని సీఎం కేసీఆర్ కేజీ టు పీజీ వరకు ఇంగ్లీష్ విద్యను ప్రతిపాఠశాలలో ఉండే విధంగా ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని, మన ఊరు -మనబడిలో భాగంగా పాఠశాలలలో వసతుల కల్పన చేస్తున్నారన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్యయాదవ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాగరాజు, ఎంపీటీసీలు బెట్టరి రేణుకనాగరాజు, ప్రతాప్‌రెడ్డి రామచంద్రయ్య, మాజీ జెడ్పీటీసీ సింగారం వెంకటయ్య, టీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ జక్కులనరసింహ, హర్షన్న, నాయకులురవినాయక్, బి నాగరాజు, ఎదురపల్లి కాశన్న, రమేష్‌రెడ్డి, మేకల చంద్రయ్య, యుగంధర్‌రెడ్డి, రఘుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మదిలేటి, మేరీ సలీమా, పార్వతమ్మ, సరళాదేవి, స్వాతి, సుమతి, పద్మజ, శ్రవాణి, ప్రమీల, నందీశ్వర్, రాఘవేందర్, సాయిశంకర్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని బుధవారం నాగర్కర్నూల్ ఆర్డీవో నాగలక్ష్మి పరిశీలించారు. శాసనమండలి ఎన్నికల దృష్ట్యా మండలంలోని ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను మండల అధికారులు సిద్ధం చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాల్లోని గదులను పరిసర ప్రాంతాన్ని ఆర్డీఓ పరిశీలించారు. కొద్దిసేపు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. ఆర్డీవో వెంట తాసిల్దార్ సరస్వతి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ ఉపాధ్యాయులు ఉన్నారు.

శరీర దారుఢ్యానికి క్రీడలు అవసరం

నవ తెలంగాణ -వంగూరు

శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో గెల్వాలాంబ యూత్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ గత మూడు, నాలుగు రోజుల నుంచి నిర్వహించారు. బుధవారం విజేతలకు బహుమతులు ప్రదానం చేయడానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.. డిండి, చింతపల్లి గ్రామాల్లో శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ దత్త క్షేత్రం సీతమ్మ గోశాల ప్రారంభం

నవతెలంగాణ - తిమ్మాజీపేట

తిమ్మాజీపేట మండలంలోని బుద్ధసముద్రం గ్రామానికి చెందిన చంద్రశేఖర రావు బుధవారం వారి తల్లి జ్ఞాపకార్థం శ్రీ దత్త క్షేత్రం సీతమ్మ గోశాలను పూజలు చేసి ఐదు పశువులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా పశువులను సాకాలేని వారు తమకు ఇస్తే తాము గోషాలలో వాటిని సంరక్షిస్తామని తెలిపారు.

శివ స్వాములకు పండ్ల పంపిణీ

VASAVI CLUB
VASAVI CL

నవతెలంగాణ- కందనూలు

మహాశివరాత్రి పర్వదినాలలో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి శ్రీశైలం కాలినడకన వెళ్తున్న శివ స్వాములకు బుధవారం పండ్లు పంపిణీ చేసినట్లు వాసవీ వనిత క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి జ్యోతిరమణకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ కో-శాధికారి పోలా అర్చ రవికుమార్‌తోపాటు క్లబ్ సభ్యులు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

శివస్వాముల ఇరుముడిలో పాల్గొన్న జెడ్పీటీసీ

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండలంలోని మారేడుమాన్ దిన్నేలో మహాశివ రాత్రినిపురస్కరించుకుని శివదీక్షలు పూనిన శివస్వాముల జ్యోతిర్ముడి కార్యక్ర మానికి బుధవారం జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్యయాదవ్ దంపతులు హాజరై గురుస్వాముల శివ స్వాముల దీవెనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి, చిన్నబాలయ్య, ఉప సర్పంచ్ శ్రీధర్‌రావు, శ్రీహరిరావు, శంకర్ నాయక్ శివస్వాముల బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండల తాసిల్దార్‌గా రమేశ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-కృష్ణ

మండల నూతన తాసిల్దార్‌గా వైపీ రమేష్ బుధ వారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను నియమిస్తూ కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీచేశారు. కలెక్టరే ట్లో విధుల నిర్వహించిన వైపీ రమేష్‌ను కృష్ణ మండ లానికి నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు ఇచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి తాసిల్దార్‌గా విధులు నిర్వహించిన టీ సురేష్‌కు అదే కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా కొనసాగుతున్నారు. వారు మాట్లాడుతూ.. మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేవిధంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేవిధంగా విధులు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది నూతన తాసిల్దార్‌లను పుష్పగుచ్చాలతో అభినందించారు.

మార్చి చివరినాటికి అందుబాటులోకి వైద్యం

- స్థానిక ఎమ్మెల్యే అబ్రహం

నవతెలంగాణ- ఉండవెల్లి

అలంపూర్ నియోజకవర్గంలోని మార్చి చివరి నాటికి వంద పడకల ఆస్పత్రి ప్రారంభానికి పనులు పూర్తిస్థాయిలో అవుతాయని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. బుధవారం చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంసహాయం నిధి నుంచి మంజూరైన రూ.18 లక్షల 3500 చెక్కులను 34మంది లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధికోసం అన్ని రంగాల్లోనూ ముందున్నట్లు తెలిపారు. వందపడకల ఆస్పత్రి నిర్మాణ పనులు త్వరలో పూర్తవుతాయని పేదలకు ఆరోగ్యం చికిత్సలు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

నవతెలంగాణ- గట్టు

ప్రమాదవశాత్తు చనిపోయిన పార్టీ కార్యకర్తల కుటుంబానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త వేమన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. బీఆర్‌ఎస్ సభ్యత్వంలో భాగంగా ప్రమాదవశాత్తు చనిపోయిన వారి కుటుంబానికి రూ. 2 లక్షల ప్రమాద బీమా కింద మంజూరై. రూ. 2 లక్షల చెక్కును ఎమ్మెల్యే బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపీపీవిజయ్, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హన్మంతునాయుడు, సర్పంచ్ చిన్నగోవిందు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం

కృష్ణ: ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో విద్యార్థులకు పాఠశాలలో సా యంత్రం అల్పాహారాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించడంతో బుధవారం మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు.విద్యార్థులకు ప్రభుత్వం సాయంత్రం అల్పాహారాన్ని అందించే పథకాన్ని నేటినుంచి అమలు పరిచిందని పాఠశాల జీహెచ్‌ఎం నిజాముద్దీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి నాగరాజ్, రంగారావు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో 'కంటివెలుగు' నిర్వహించాలి

- పీడీఎస్‌యూ

ధరూర్: ప్రభుత్వం చొరవ తీసుకొని అన్ని విద్యాసంస్థలలో కంటి చూపు సమస్యలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ డిమాండ్ చేశారు. గద్వాల్ పట్టణంలోని పీడీఎస్‌యూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్) ద్వారా గతంలో పాఠశాలల్లో విద్యార్థులకు సాధారణ కంటి పరీక్షలు చేసే ప్రభుత్వం ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో 'కంటివెలుగు' శిబిరాలకు పాఠశాలలు, ఇంటర్ కళాశాలల విద్యార్థులను అనుమతించకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..'కంటివెలుగు' రెండో దశను ప్రభుత్వం కంటిపరీక్షలు జరిపి అవసరమైన వారికి కళ్లద్దాలు అందేలా, శస్త్రచికిత్స అవసరమైన వారిని వైద్యసిబ్బంది గుర్తిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీం పాషా , జిల్లా ప్రధాన కార్యదర్శి హరీష్ , జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భౌరాపూర్ జాతరను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం భౌరాపూర్‌పెంటలో చెంచుల ఆరాధ్య దైవం భ్రమరాంబిక, మల్లికార్జునస్వామి కల్యాణోత్సవానికి చెంచు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. చెంచులు భౌరమ్మను ఆడబిడ్డగా, మల్లికార్జునస్వామిని అల్లుడిగా భావించి నిర్వహించే కల్యాణానికి ఫిబ్రవరి 17వ, 18వ, ,19 తేదీల్లో మూడు రోజులపాటు జరిగే భ్రమరాంబిక మల్లికార్జునుల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అచ్చంపేట డిపో నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

జిల్లాల్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన

నవతెలంగాణ - కందనూలు

ఇ నెల 9వ తేదీ నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా .. జిల్లా అధికారులకు అవేమి పట్టడం లేదని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ మెయిన్ రోడ్లపై బీఆర్‌ఎస్ ఫ్లెక్సీలు పుట్ట గొడుగుల్లా వెలిసిన అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిన్న జరిగిన ఎన్నికల సమావేశంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు ఫ్లెక్సీల తీసివేత అంశాన్ని కలెక్టర్ దగ్గర ప్రస్తావిస్తే ఇదే రోజు తీసివేయిస్తానని మాట ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా కేంద్రంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించి, ఎన్నికల కోడ్‌ను కఠినంగా అమలు చేయాలని కోరారు.

ఆవుకు శస్త్ర చికిత్స

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రానికి చెందిన కర్రెన్న అనే రైతు ఆవు రెండు రోజుల క్రితం నుంచి పొట్ట ఉబ్బి ఇబ్బంది పడుతుండడంతో మండల పశువైద్య అధికారి బాను కిరణ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో డాక్టర్ భాను కిరణ్, డాక్టర్ రాజేష్ కుమార్ ఆవును పరీక్షించి అర్దపొట్టలో అరగని పదార్థాలు ఉండటంతో ఆవు ఇబ్బందికి గురవుతుందని గుర్తించి శస్త్రచికిత్స నిర్వహించి వందకేజీల అరగని తిండి పదార్థాలు పొట్టనుండి బయటకు తీశారు. దీంతో రైతు కర్రెన్న డాక్టర్ భాను కిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

వంటశాల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ- కృష్ణ

వంటశాల నిర్మాణానికి మండలంలోని కున్సి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం భూమిపూజ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మనబడి కార్యక్రమం భాగంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వంటశాల, మరుగుదొడ్ల నిర్మాణం, మూత్రశాల నిర్మాణం పనులకు గ్రామ సర్పంచ్ శంకరమ్మ అంజనేయులు గౌడ్ పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రామచందర్, ఉపసర్పంచ్ మణెమ్మ, ఎస్ఎంసి చైర్మన్ నల్లే రాజమ్మ, మాజీ సర్పంచ్ జగ్గిలి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి గ్రంథ ఆవిష్కరణను నిలిపివేయాలి

- కేవీపీఎస్ అధ్వర్యంలో నిరసన

అలంపూర్‌లో..

కందనూలులో..

నవ తెలంగాణ- అలంపూర్

మండల కేంద్రంలో కేవీపీఎస్ అధ్వర్యంలో మనుస్మృతి గ్రంథ ఆవిష్కరణకు నిలిపివేయాలని ఎంపీడీవో కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం మనుస్మృతి ఆవిష్కరణకు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మనుస్మృతులను రాసిన ఆర్యవీర్‌దల్, సమరసతా సంయుక్త అధ్వర్యంలో స్వామిదయానంద సరస్వతి జయంతి సందర్భంగా మాడుగుల పనిశర్మతో మనుస్మృతి గ్రంథంగా ఆవిష్కరణ చేస్తున్నారని, మనుస్మృతి భారత దేశాన్ని తిరిగి అనాగరికంలోకి తీసుకుపోవడానికే తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు. ఇటువంటి అనాగరిక ఆలచనలతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించబడతాయని అన్నారు. మను శాస్త్రం ప్రకారం స్త్రీలు, దళిత బహుజనులను చదువుకు దూరం అవుతారని వివరించారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. ఈ దేశంలో కులవ్యవస్థను బలపరచుటలో మనుస్మృతి పునాదిరాయిగా పని చేస్తుందని, ప్రజలు వీటిని ఎప్పటికప్పుడు ఇలాంటి విధానాలను వ్యతిరేకించాలని, దేశ అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. దేశానికి అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ మనుధర్మ శాస్త్రంను ముందుకు తీసుకువస్తుందని,సైన్స్ ద్వారా ప్రపంచం ముందుకు పోతుంటే శాస్త్రల ద్వారా నేడు బీజేపీ ప్రభుత్వం భారత దేశాన్ని వెనక్కి లాగుతున్నదని, ప్రజలను బానిసలగా మార్చే ప్రయత్నం ఈ దేశములో జరుగుతోందని విమర్శించారు. దీంతో ప్రజలు తిప్పికొట్టేందుకు కేవీపీఎస్ సంఘం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు కె.వెంకటస్వామి, మండల కార్యదర్శి కె.నాగరాజు, పట్టణ కార్యదర్శి అయ్యప్ప, శరత్, ప్రబుదాసు, వెంకటేశ్వర్లు రమేష్ పాల్గొన్నారు.

ఉండవల్లి: మనపాడు మండల కేంద్రంలో నిమనుస్మృతిని వ్యతిరేకిస్తూ బుధవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని కాపాడితేనే అన్ని కులాలకి మతాలకి వర్గాలకు సంబంధించిన ప్రజలందరూ స్వేచ్ఛగా సమానంగా జీవిస్తారని అన్నారు. ప్రపంచ అతిపెద్ద రాజ్యాంగం అనేది అలాంటి రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభు త్వం రద్దు చేయాలని కుట్రలు చేస్తుందని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మానుకోవాలని లేనిపక్షంలో రాజ్యాంగ పరిరక్షణ సమితి ఉద్యమాలు చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు రాజు, నాగన్న, బీసన్న, హుస్సేన్, కృష్ణ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో బుధవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ అధ్వర్యంలో మనుస్మృతిని వ్యతిరేకిస్తూ నిరసన నిర్వహించారు. దేశప్రజల విచ్ఛిన్నానికి ఉపయోగపడే మనుస్మృతిని వ్యతిరేకించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 15న కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో 1776లో మను అనే ఋషి రాసిన మనుధర్మ శాస్త్రాన్ని మళ్లీ పాఠ్యాంశ రూపకంగా యూనివర్సిటీలలో ప్రవేశపెడుతున్న దానిని వ్యతిరేకిస్తూ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని పూర్తిస్థాయిలో మార్చుచేయాలనే కుట్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి వారి యొక్క మాతృసంస్థ అయిన ఆర్‌ఎస్‌ఎస్ అడుగుజాడల్లో ప్రజలందరికీ ఇబ్బందులు కలిగించే శాస్త్రాన్ని ముందుకు తీసుకొస్తూ ఈరోజు ప్రవేశపెట్టడం అనేది భారత రాజ్యాంగాన్ని ముమ్మాటికి రద్దు చేయడమే అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడితేనే అన్ని కులాలకి మతాలకి వర్గాలకు సంబంధించిన ప్రజలందరూ స్వేచ్ఛగా సమానంగా జీవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత శివకుమార్, కృష్ణ, చంద్రయ్య, శివుడు, బాల, మల్లేష్, జీవ, అనిల్, రాజు, శివ, రాములు, గౌరయ్య పాల్గొన్నారు.

ఉండవల్లిలో..

ఉపాధ్యాయులకోసం ఎమ్మెల్సీలు చేసిందేమీ లేదు

- తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ -మరికల్

మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం బాలుర ఉన్నత పాఠశాలలో కన్యనూర్, ఉన్నత పాఠశాల సమావేశంలో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఓట్లతో ఎన్నికైనటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం చేసింది శూన్యమని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు శేర్‌కృష్ణారెడ్డి, నరసింహ అన్నారు. తపస్ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీఅభ్యర్థి ఏవీయన్‌రెడ్డికి మద్దతుగా తెలంగాణ ఏర్పడ్డాక ఉపాధ్యాయ సమస్యలు రెట్టింపు అయ్యాయన్నారు. ఉపాధ్యాయుల సొంత డబ్బులను చెల్లించుటకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడం లేదన్నారు. ప్రభు త్వానికి ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి కలగాలంటే ప్రభుత్వాన్ని నిలదీసే ఏవీయన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, తపస్ నాయకులు రాంచందర్, బసంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని పాదయాత్ర

నవతెలంగాణ -ధన్వాడ

మంగళవారం రాత్రి పాదయాత్ర ముగించుకొని మందిపల్లి గేటు వద్ద బస చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు మందిపల్లి గెట్ నుంచి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం రాఘవాచారి అధ్వర్యంలో పాదయాత్రగా బయలుదేరి మందిపల్లి గ్రామానికి చేరుకొని కంపెనీ వల్ల కలిగే నష్టాలను వివరించి ఇంటింటికీ కరపత్రాన్ని అందించి అక్కడున్న పెద్దలను గ్రామ సర్పంచులను కలిసి పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. మందిపల్లి తండా మీదుగా అప్పంపల్లి గ్రామానికి చేరుకొని అక్కడ ఉన్న ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఈ సమస్యను వివరిస్తూ కేవలం బడా బాబుల కోసం నిర్మిస్తున్న ఈ కంపెనీ వల్ల పేదలకు ఒరిగేదేం లేదని ఆ కంపెనీ గ్రామాల మధ్య నెలకొల్పితే అయ్యే విషకారికాలు పిల్లల ఎదుగుదలను పాడు చేస్తుందని మెదడు వాపు వ్యాధులు, క్యాన్సర్ వంటి రోగాల బారిన పడి చిన్నతనంలోనే ముసలితనం వచ్చేస్తుందని తెలిపారు. అక్కడి నుంచి మాదన గ్రామాన్ని చేరుకొని పర్యటిస్తూ సర్పంచ్ ఇంటికి తాను కూడా మద్దతుగా ఉంటానని తెలిపినట్లు పేర్కొన్నారు. రాంకిష్టయ్యపల్లి గ్రామానికి చేరుకొని అక్కడి నుంచి కిష్టాపూర్ గ్రామానికి చేరుకొని గ్రామంలో బస చేసి ఉదయాన్నే ఉదయం బయలుదేరి గుంటూరు నుంచి కేక పాదయాత్ర కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, పాలమూరు అధ్యయన వేదిక నారాయణపేట కన్వీనర్ వెంకట రాములు, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు బలరాం ,మారెప్ప , ప్రజా కళామండలి రమేష్, శివ, విద్యార్థి నాయకులు నాగరాజు ,చిత్తనూరు యువకమండలి , ఏక్లాస్పూర్ రైతుమండలి , బాధిత గ్రామాల్లోని ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

నవతెలంగాణ - బిజినేపల్లి

మండలంలో గుడ్ల నర్వలో గిరిజనుల ఆరాధ దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ.. బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తెచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి సంత్‌సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సంత సేవాలాల్ మహారాజ్ క్రమశిక్షణ కలిగిన బాలబ్రహ్మచారిని అని బం జారా జాతికి కులదైవంగా భావించే వాళ్లని అన్నారు. మాజీ సర్పం చ్ మల్లికార్జుననాయక్, రమేష్, హనుమంతు, లాల్‌సింగ్, రాజు పాల్గొన్నారు.

ధన్వాడ: ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఆకుమర్రి తండాలో సేవలాల్ మహారాజ్ జయంతి పాల్గొన్న గ్రామ సర్పంచ్ సుగుణగోపాల్‌నాయక్, ఉప సర్పంచ్ రాము నాయక్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, స్కూల్ టీచర్లు సునంద, తులసిరాం, సంపత్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఊరుకొండ: లంబాడి జాతి ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం ఉర్కొండపేట గ్రామపంచాయితీ పరిధిలోని రాగూర్ తాండాలో సేవలాల్ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకులు నాగోజి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు ఉర్కొండ పేట గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షులు విజేందర్, ఉప అధ్యక్షులు పోలే కృష్ణ, తాండాయువకులు పెద్దలు, పాల్గొన్నారు.

ధన్వాడలో..

బిజినేపల్లిలో..

ఊరుకొండలో..

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతలంగాణ- ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో గట్టు మండలం పరిధిలోని బోయలగూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఈశ్వరమ్మ చికిత్స నిమిత్తంకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 43వేల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు వీరేష్ గౌడ్, ఖాసీం, గోపాల్ రెడ్డి, ఆనంద్, ముక్కరన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీకిట్ల పంపిణీ

నవతెలంగాణ- ధరూర్

జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సబ్ సెంటర్లలో ఎన్‌సీడీ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ఎన్‌సీడీ కిట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్‌సీడీ కిట్లు 30,000 వచ్చాయని, హైపర్ టెన్షన్, మధుమేహం ఉన్నవారి వివరాలు ఇవ్వాలన్నారు. హైపర్ టెన్షన్ ఉన్నవారు 28,894 మంది ఉన్నారని, మధుమేహం ఉన్న వారు 13,608 మంది ఉన్నారని, మొత్తం 42,502 మంది ఉన్నారని, వారు ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేసుకునే మందులు ఈ కిట్లలో ఉంచుకొని ప్రతిరోజూ క్రమం తప్పకుండా మందులు వాడేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. బీపీ, షుగర్ ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్‌సీడీ కిట్లను తీసుకోవాలని కోరారు. షుగర్, బీపీకి సంబంధించిన మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు గుర్తింపు కోసం మైనింగ్ సిబ్బందికి రెండుజతల దుస్తులను కలెక్టర్ వల్లూరు క్రాంతి పంపిణీ చేశారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో ఏడీ మైనింగ్ శాఖసిబ్బందికి ఒక్కొక్కరికీ రెండు జతలబట్టలు, బూట్లు, టోపీ, విసిల్ తదితర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ శశికళ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సిద్దప్ప, వైద్య సిబ్బంది, ఏడీ మైనింగ్ అధికారి విజయ రమ రాజు, రవి కుమార్ రెడ్డి, గోపాల్, శ్రీనివాసులు, విజయ బాష్కర్, మహమూద్, దినేష్ పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులకు హాజరు కావాలి

నవ తెలంగాణ -మరికల్

మండల కేంద్రంలో పదోతరగతి విద్యార్థులు ఏప్రిల్ 3నుంచి ప్రభుత్వ పరీక్షలకు హాజరుకావాలని వారిని పరీక్షలకోసం సంసిద్ధంగా చేయుటకు వారికి ప్రత్యేక దినాలు ఉదయం నుంచి సాయంకాలం ప్రత్యేక తరగతులు నిర్వహించబడతాయని బాలికలు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మనోరంజని బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఉదయం సాయంకాలం స్నాక్స్ ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా బుధవారం నుంచి 34రోజులు ప్రతివిద్యార్థికి ప్రతిరోజూ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పాఠశాలలో విద్యార్థుల కు స్నాక్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోరంజని, స్వాతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

నవతలంగాణ- ధరూర్

సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి సందర్భంగా వాల్మీకులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డికి చింతలపేట చెందిన వాల్మీకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించి మిఠాయి తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్‌కి, ఎమ్మెల్యేకి బీఆర్‌ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, గద్వాలటౌన్ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బీఆర్‌ఎస్ నాయకులు సీతారాములు, తిమ్మప్ప, వెంకటేష్, రామకృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, బీసీ హాస్టళ్ల తనిఖీ

నవతెలంగాణ - అయిజ

మున్సిపాలిటీలోని ఎస్సీ, బీసీ, హాస్టళ్లను జిల్లా సంక్షేమ అధికారి శ్వేతా ప్రియదర్శిని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హాస్టళ్లలో విద్యార్థులందరూ పదోతరగతి పరీక్షలు అతి తొందరలో ఉన్నాయన్నారు. సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు చదువుపై దృష్టిసాధించాలన్నారు. విద్యార్థులను క్రమశిక్షణగా ఉంచాలని వార్డెన్ శేఖర్, కృష్ణకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి సరోజ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్దకల్: స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలోని శివాలయంలో ఈ నెల 18న మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించినట్లు ఆలయ చైర్మన్ ప్రహల్లాదరావు, ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. శివాలయంలో మహాశివరాత్రి రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, స్పర్శ దర్శనం జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు స్వామి వారి సేవలో పాల్గొనేందుకు రూ.151 చెల్లించి రసీదు పొందాలని కోరారు.